

# ఇతరులకు సహాయపడుటకు సహాయమును పొందుట

పరిచర్య చేయుటకు మన ప్రయత్నములందు మనకు సహాయము అవసరమైనప్పుడు మనము ఇతరులను ఎలా చేర్చుకోగలము? పరిచర్య మౌఖిక సంభాషణలందు మరియు మొదటి-ఆదివారపు సలహాసభలందు పాల్గొనుము.

మెదడు, వెన్నులోని నాడీమండలమును నాశనము చేయు వ్యాధి, కాథీని నడవకుండా చక్రాల కుర్చీకి పరిమితం చేసినప్పుడు, తన కుర్చీలోనుండి మంచము మీదకు వెళ్ళుటకు ప్రతీ రాత్రి తనకు సహాయము అవసరమని ఆమె కనుగొన్నది. ఆ పని ఒకే సభ్యుడు చేయాలంటే చాలా పెద్ద పని. కనుక పెద్దల సమూహము ఆమె పరిస్థితి గురించి ఆలోచన చేసి, ప్రతీ సాయంత్రము ఆమెకు సహాయపడుటకు ఒక ప్రణాళికను చేయుటకు నిర్ణయించారు.[1]

మనము సేవ చేయు వారి యొక్క అవసరాలు మరియు బలములను మనము తెలుసుకోగలిగినప్పుడు, వారి అవసరతలను తీర్చుటకు మనకు ఇతరుల సహాయము అవసరమని మనము కనుగొనవచ్చును. ఇతరులను సరైనరీతిలో ఎలా చేర్చుకోవాలో చర్చించుటకు పరిచర్య మౌఖిక సంభాషణలు మరియు మొదటి-ఆదివారపు సలహాసభలు రెండు అవకాశాలు.

### *పరిచర్య మౌఖిక సంభాషణలు*

పరిచర్య చేయు సహోదరీలు మరియు ఉపశమన సమాజపు అధ్యక్షత్వము లేక పరిచర్య చేయు సహోదరులు మరియు పెద్దల సమూహము అధ్యక్షత్వమునకు మధ్య త్రైమాసిక మౌఖిక సంభాషణలు, పరిచర్య చేయు వారి గురించి మనము చేయు ఏకైక అధికారిక నివేదిక. కనీసం మూడు నెలలకొకసారి చొప్పున (1) పరిచర్య చేయుటకు నియమించబడిన కుటుంబాలు మరియు వ్యక్తుల యొక్క బలములు, అవసరాలు, మరియు సవాళ్ల గురించి ఆలోచన చేయుట (2) సమూహము, ఉపశమన సమాజము, లేక వార్డు సలహాసభలు ఏ అవసరాలకు సహాయపడగలరో తీర్మానించుట మరియు (3) నాయకుల నుండి నేర్చుకొనుట మరియు పరిచర్య ప్రయత్నములందు ప్రోత్సహించబడుటకు మౌఖిక సంభాషణ ఒక అవకాశమును కలిగియున్నది.

పెద్దల సమూహపు అధ్యక్షుడు మరియు ఉపశమన సమాజపు అధ్యక్షురాలు ముఖ్యమైన అవసరాలను నేరుగా బిషప్పుకు తెలియచేయును మరియు అతని నుండి సలహాను, నడిపింపును పొందును.

పరిచర్య మౌఖిక సంభాషణలను గూర్చి ఎక్కువ సమాచారమును **ministering.lds.org** వద్ద మీరు కనుగొంటారు.

### పరిచర్య మౌఖిక సంభాషణలను అర్థవంతమైనవిగా చేయుట

పరిచర్య కార్యక్రమము సంఘము యొక్క భవిష్యత్తును ప్రభావితం చేసి నిర్ణయించే కారకముగా ఉన్నదని అధ్యక్షుడు రస్సెల్ ఎమ్. నెల్సన్ చేసిన ప్రకటనను బలపరుస్తూ, పన్నెండుమంది అపొస్తులుల సమూహములోని ఎల్డర్ గారీ ఈ. స్టీవెన్‌సన్ ఇలా బోధించారు, "ఆయన దర్శనము యొక్క నెరవేర్పు . . . సహోదరులు మరియు సహోదరీలు పరిచర్యకు సంబంధించిన మౌఖిక సంభాషణలందు ఎంత బాగా బోధింపబడ్డారు, ఎంత బాగా నిమగ్నమై యున్నారు అను దానిపై ఆధారపడియుండును." [2]

పరిచర్య చేయు సహోదరులు మరియు సహోదరీలకు ఐదు చిట్కాలు:

- ఉపదేశమును వెదకుచు మౌఖిక సంభాషణకు వెళ్ళుము. నేర్చుకొనుటకు సిద్ధపడియుండుము.
- ఇతరులను చేర్చుకొనుటకు మీకు అవసరమైన అవసరతలను చర్చించుటకు సిద్ధపడుము.

• కేవలము అవసరతలపై కాకుండా, వ్యక్తుల బలములు మరియు సామర్ధ్యములపై, దృష్టిసారించుము.

• మీ పరిచర్య విజయవంతమైదని భావించదగిన ఫలితాల గురించి సంప్రదించుము.

• అవసరమైనట్లుగా త్రైమాసిక మౌఖిక సంభాషణల మధ్య సలహా పొందుటకు అధ్యక్షత్వమును సంప్రదించుము.

నాయకులకు ఐదు చిట్కాలు:

• మౌఖిక సంభాషణలు ఎక్కువసేపు ఉండనవసరము లేదు, కానీ అర్ధవంతమైన సంభాషణను అనుమతించునట్లు ఒక ప్రదేశములో దర్శించుటకు తగినంత సమయాన్ని ప్రణాళిక చేయుము.

• పరిచర్య చేయు సహోదరుడు లేక సహోదరికి పరిచర్య చేయుటకు అవకాశమును తీసుకొనుము.

• మీరు కేవలము సందర్శనాలను లెక్కించుట లేక సంప్రదించారని జాబితాలో గుర్తిస్తున్నట్లు కనబడే ప్రశ్నలను అడగవద్దు ("మీ పరిచర్య చేయుటను మీరు పూర్తి చేసారా?"). కోరదగిన ప్రవర్తనలను బలపరచే ప్రశ్నలను అడుగుము ("కుటుంబము కొరకు మీరు ప్రార్థించినప్పుడు మీకు ఎటువంటి ప్రేరేపణలు కలిగినవి? ఆ ప్రేరేపణలపై మీరు స్పందించినప్పుడు ఏమి జరిగింది?").

• సద్భావముతో విని, వివరాలను వ్రాయుము.

• కలిసి ఆలోచన చేయుము. పరిచర్య చేయు సహచరులు తాము పరిచర్య చేయుటకు నియమించబడిన వారి కొరకు బయల్పాటును హక్కుగా కలిగియున్నారు.

పరిచర్య మౌఖిక సంభాషణల గురించి ప్రశ్నలు మరియు జవాబులు

పరిచర్య మౌఖిక సంభాషణ అనగా ఏమిటి?

అది పరిచర్య చేయు సహోదరులు మరియు పెద్దల సమూహపు అధ్యక్షత్వము యొక్క సభ్యుని మధ్య లేక పరిచర్య చేయు సహోదరీలు మరియు ఉపశమన అధ్యక్షత్వపు సభ్యురాలి మధ్య పరిశుద్ధాత్మ ప్రేరేపణను కోరి, పొందుటను అనుమతించు సందర్భములో జరుగు ఒక చర్చ. తత్ఫలితంగా, పరిచర్య చేయు సహోదరులు మరియు సహోదరీలు రక్షకుని విధానములో కావలికాయుటకు, ప్రేమించుటకు, బోధించుటకు, మరియు ఆదరించుటకు ప్రేరేపించబడగలరు.

*ఈ త్రైమాసిక మౌఖిక సంభాషణలు స్వయంగా చేయాల్సిన అవసరమున్నదా?*

సాధారణంగా అవి స్వయంగా జరపబడాలి, కాని ముఖాముఖి సమావేశము సాధ్యము కానప్పుడు ఫోను లేక ఆన్‌లైన్ ద్వారా అవి జరపబడవచ్చును. సాధారణంగా, తగిన సమయంలో సహచరులిరువురు మౌఖిక సంభాషణలందు పాల్గొంటారు.

*పరిచర్య మౌఖిక సంభాషణ యొక్క ఉద్దేశ్యమేమిటి?*

ప్రస్తుతపు పరిస్థితులను సమీక్షించుటకు, భవిష్యత్ ప్రణాళికలను చేయుటకు, మరియు వారు పరిచర్య చేస్తున్న వ్యక్తులు లేక కుటుంబాలకు అవసరమైన సహాయమును సంపాదించుటకు, పరిచర్య చేయు సహోదరులు మరియు సహోదరీలకు పరిచర్య మౌఖిక సంభాషణలు ఒక అవకాశముగా నున్నవి. పెద్దల సమూహము మరియు ఉపశమన సమాజము అందించగల వనరులను గూర్చి మాట్లాడుటకు అది ఒక అవకాశము.

*గోప్యమైన లేక సున్నితమైన సమస్యలతో నేను ఎలా వ్యవహరించగలను?*

పరిచర్య చేయు సహోదరులు లేక సహోదరీలు గోప్యమైన సమాచారమును పెద్దల సమూహము లేక ఉపశమన సమాజ అధ్యక్షురాలితో—లేక నేరుగా బిషప్పుతో మాత్రమే పంచుకుంటారు. గోప్యమైన లేక సున్నితమైన సమాచారము మొదటి-ఆదివారపు సలహా సభలందు పంచుకొనబడరాదు.

**ministering.lds.org** వద్ద పరిచర్య మౌఖిక సంభాషణలను చూపు శిక్షణ వీడియోలను మీరు చూడవచ్చును.

మొదటి-ఆదివారపు సలహాసభలు

పరిచర్య మౌఖిక సంభాషణలకు అదనముగా, మొదటి-ఆదివారపు సలహాసభలు పరిచర్య చేయుటలో ఇతరులను చేర్చుకొనుటకు మరొక విధానము. ఉపశమన సమాజము మరియు పెద్దల సమూహపు సమావేశాలలో, హాజరైన వారికి ఆత్మ ద్వారా మరియు గుంపులోని ఇతరులనుండి ప్రేరేపణ రాగలదు.

సలహాసభ యొక్క ఉద్దేశము :

• "స్థానిక బాధ్యతలు, అవకాశాలు, మరియు సవాళ్ళను గూర్చి కలిసి ఆలోచన చేయుము;

• "ఒకరినొకరి పరిజ్ఞానములు మరియు అనుభవాల నుండి నేర్చుకొనుము; మరియు

• "ఆత్మ నుండి పొందిన భావనలపై చర్య తీసుకొనుటకు మార్గములను ప్రణాళిక చేయుము." [3]

సలహాసభలు చర్చలను మించినవి: సమావేశాలు ఆత్మ చేత ప్రేరేపించబడినట్లుగా వ్యక్తులుగా లేక ఒక గుంపుగా చర్య తీసుకొనుటకు మనల్ని నడిపించును. ఈ సమావేశాల ఫలితంగా సభ్యులు ప్రభువు యొక్క కార్యమును నెరవేర్చుటకు ఒక అభిలాషను పొందగలరు.

ఆచరించుటకు ఆహ్వానము

"ఈరోజు మా ప్రార్థన ఏమనగా," "ప్రతీ పురుషుడు మరియు స్త్రీ---మరియు మన యుక్తవయస్సుగల యువతీ, యువకులు---ఒకరినొకరి కొరకు హృదయపూర్వకమైన శ్రద్ధ చూపుటకు మరింత లోతైన ఒడంబడిక చేసుకుంటారు, ఆవిధంగా చేయుటకు క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమ చేత మాత్రమే వారు ప్రేరేపించబడతారు," [4] అని పన్నెండుమంది అపొస్తులుల సమూహములోని ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాలాండ్ అన్నారు.

యేసు ఇతరులను చేర్చుకున్నాడు

యేసు ఐదు బార్లీ రొట్టెలు మరియు రెండు చిన్న చేపల నుండి 5,000 జన సమూహమునకు ఆహారమిచ్చాడు. ఈ పరిచర్య చేయు క్రియలో రక్షకుడు ఇతరులను ఎన్నిసార్లు చేర్చుకున్నాడో గుర్తించుటకు యోహాను 6:5–14 చదువుము.

"పరిచర్య సూత్రములు" వ్యాసములు ఒకరినొకరి కొరకు శ్రద్ధ తీసుకొనుటను నేర్చుకొనుటకు మనకు సహాయపడుటకు ఉద్దేశించబడినవి--- దర్శించినపుడు సందేశములుగా పంచుకొనబడుటకు కాదు. మనము సేవ చేయు వారిని మనము తెలుసుకొన్నప్పుడు, మన శ్రద్ధ మరియు కనికరమునకు అదనముగా వారికి అవసరమైన సందేశమును తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ మనల్ని ప్రేరేపించును.

ఇతరుల అవసరాలను గూర్చి సలహాలిచ్చుట పరిచర్య మౌఖిక సంభాషణల యొక్క ముఖ్యమైన ఉద్దేశము. 2018 సెప్టెంబరు సంచికలో "వారి అవసరాలను గూర్చి ఆలోచన చేయుట," పరిచర్య సూత్రముల వ్యాసమును కూడా చూడుము.

వివరణలు

1.See *Mormon Messages* video "Lift," lds.org/media-library.
2. "పరిచర్య ముఖాముఖి సంభాషణలు" (వీడియో) లో, గారీ ఈ. స్టీవెన్సన్, ministering.lds.org.

3.*Come, Follow Me—For Melchizedek Priesthood and Relief Society*, in *Ensign* or *Liahona*, Nov. 2017, 140; comefollowme.lds.org వద్ద కూడా లభ్యమగును.

4.Jeffrey R. Holland, "Be With and Strengthen Them," *Ensign* or *Liahona*, May 2018, 103.

© 2018 by All rights reserved. Printed in USA. English approval: 6/17. Translation approval: 6/17. Translation of *Ministering Principles, October 2018.* Telugu. 15053 421